


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

10 గురువారం సెప్టెంబర్ 2026 పేజీలు: 3


## జిల్లా ప్రభుత్వ వైద్య శాఖ అద్దె వాహనదారుల ఆవేదన




**3 ఏళ్లుగా బిల్లులు పెండింగ్**

**నల్గొండ – సెప్టెంబర్ 9( సత్య నిష్ట)**

నల్గొండ జిల్లా ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోని జిల్లా ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రులు, పీహెచ్‌సీలలో నిత్యం తిరుగుతున్న అద్దె వాహనాలకు గత మూడు సంవత్సరాలుగా బిల్లులు చెల్లించడం లేదు. జిల్లాలో దాదాపు 80కి పైగా వాహనాలు – 108, అమ్మ ఒడి, అధికారుల వాహనాలు, పేషెంట్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలు ప్రభుత్వ సేవలో ఉన్నాయి. ప్రతి డ్రైవర్ బ్యాంకులో అప్పు చేసి వాహనం కొని, నెలకు రూ.30 వేలు ఈఎంఐ కడుతున్నాడు. ప్రభుత్వ అద్దె రాక 36 నెలలుగా కుటుంబాలు ఆర్థికంగా చితికిపోయాయి. ఫైనాన్స్ కంపెనీలు వాహనాలు లాక్కుపోతున్నాయి. డీజిల్ ధర పెరిగింది, డ్రైవర్ జీతం, ఇన్సూరెన్స్ భారం అంతా మాదే.డి ఎంఓ ఆఫీస్ చుట్టూ తిరిగి తిరిగి విసిగిపోయాం."పై నుండి బడ్జెట్ రాలేదు" అనే ఒక్క మాటతో అధికారులు తప్పించుకుంటున్నారు. కరోనా సమయంలో మా వాహనాలే నల్గొండ ప్రజలకు ప్రాణం పోశాయి. ఇప్పుడు మా ప్రాణం పోతుంటే పట్టించుకునే వారే లేరు.

**ప్రభుత్వానికి మా విజ్ఞప్తి**

నల్గొండ జిల్లా అద్దె వాహనదారుల 3 ఏళ్ల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి. ప్రతి నెలా సకాలంలో జీతం లాగా అద్దె చెల్లించే విధానం తేవాలి.

## హోరా హోరీ, పట్టణ ఆర్య వైశ్య సంఘం ఎన్నికలు




**కోదాడ – సెప్టెంబర్ 9 (సత్యనిష్ట)** కోదాడ పట్టణ ఆర్యవైశ్య సంఘ ఎన్నికలు బుధవారం నిర్వహించ బడ్డాయి. ఈ ఎన్నికలలో 10 మంది అభ్యర్థులు నామినేషన్ వేయగా ఎనిమిది మంది ఉప సంహ రించుకున్నారు. ఎన్నికల బరిలో పట్టణాని కి చెందిన ఆర్య వైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు పైడిమర్రి నారాయణ రావు. రాయపూడి వెంకట నారాయణ లు నిలిచారు. గత పది రోజులుగా ఇరువురు అభ్యర్థులు పట్టణంలో తమ అను చరులతో తిరుగుతూ ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఇప్పటి వరకు కోదాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం కమిటీ ఏక గ్రీవంగానే ఏర్పాటు అవుతూ వచ్చింది. మొట్ట మొదటి సారిగా సంఘానికి ఎన్నికలు నిర్వహించ బడుతుండడంతో పట్టణం లోని ఆర్య వైశ్యుల తో పాటు ఇతర సామాజిక వర్గాలు సైతం ఈ ఎన్నికల పై దృష్టి పెట్టాయి. పది రోజులుగా ఉత్కంఠ నెలకొన్న ఈ ఎన్నికల హడావిడి బుధవారం తో ముగిసింది. ఈ ఎన్నికలో 806 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీటిలో 419 ఓట్లు పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు పైడిమర్రి నారాయణ రావు కు. 384 ఓట్లు రాయపూడి వెంకట నారాయణ కు రాగా మూడు ఓట్లు చెల్లలేదు. ఎన్నికల అధికారి ఇరుకుల్ల చెన్న కేశవరావు గెలిచిన అభ్యర్థి కి ధ్రువ పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వైశ్య సంఘానికి పలు రకాల సేవలను అంద జేస్తున్నానని భవిష్యత్తులో సైతం ఆర్య వైశ్యుల ఐక్యత కు పటిష్టత కు కృషి చేస్తానన్నారు ఆర్య వైశ్యుల లోని అన్ని వర్గాల ప్రజల కు పార్టీల కు రాజకీయాల కు అతీతంగా అందు బాటులో ఉంటూ తన సేవలను కొన సాగిస్తానన్నారు. తన గెలుపు కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. పైడిమర్రి నారాయణ రావు ను జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వర రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ పైడిమరి సత్యబాబు, వైశ్య ప్రముఖులు పైడిమర్రి వెంకట్ నారాయణ, చల్లా రామ్మూర్తి, ఇమ్మడి రమేష్ ని శ్రీధర్, వెంపటి మధు, చెల్లా ప్రకాష్, ఓరుగంటి బ్రహ్మం, వంగవీటి శ్రీనివాస రావు, ఓరుగంటి పాండు తదితరులు అభినందించారు.

## కేసీఆర్ ఫామ్ హౌస్‌పై కాంగ్రెస్ గుండాల దాడిని ఖండిస్తున్నాం



**మర్రిగూడ సత్య నిష్ఠ :**తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సారథి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్ హౌస్‌పై కాంగ్రెస్ శ్రేణులు చేసిన దాడిని ఇందుర్తి మేటీచందాపూర్ బీఆర్ఎస్ కాంటెస్ట్ సర్పంచ్ అభ్యర్థి ఏరుకొండ అబ్బయ్య తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు తావులేదని ఆయన మండిపడ్డారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ కోసం అహర్నిశలు పోరాడిన ఉద్యమ నాయకుడిపై దాడులకు దిగడం తెలంగాణ సమాజానికే కాకుండా, ప్రజాస్వామ్యానికి కూడా పెద్ద అవమానమని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకుల మధ్య రాజకీయ విభేదాలు ఉండటం సహజమేనని, కానీ ఇలా భౌతిక దాడులకు పాల్పడటం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు.తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచే ఇలాంటి అప్రజాస్వామిక చర్యలను ప్రజాస్వామ్యవాదులంతా ముక్తకంఠంతో ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ దాడికి పాల్పడిన దుండగులపై ప్రభుత్వం తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని ఏరుకొండ అబ్బయ్య డిమాండ్ చేశారు.

## బీఆర్ఎస్ వైఖరిపై ధ్వజమెత్తిన బహుజన నాయకులు




- **జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, కాంపాటి శ్రీనివాస్**

**కోదాడ – సెప్టెంబర్ 9 (సత్యనిష్ట)** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను అవమానించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, ఆయనను ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేసి పదేళ్ల పాటు ఏ పదవీ చేపట్ట కుండా చర్యలు తీసు కోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి ఆదేశాల మేరకు బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి పిడతల శ్రీను ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన నాయకులు సమావేశమై బీఆర్ఎస్ వైఖరిపై ధ్వజ మెత్తారు. ఈ సమావేశానికి జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కాంపాటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శాసన సభలో ప్రజా సమస్యల పై చర్చించ కుండా బిఆర్ఎస్ పార్టీ నాయకులు వీధి రౌడీల మాదిరిగా ప్రవర్తించడం, మహిళా ప్రజా ప్రతినిధుల పై దౌర్జన్యానికి దిగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. శాసన సభ గౌరవాన్ని దిగజారుస్తూ రౌడీయిజం చేయడం, మహిళల పై దౌర్జన్యాల కు పాల్పడటం సరి కాదన్నారు. స్పీకర్ పదవికి భంగం కలిగించేలా వ్యవహరించిన నాయకుల పై కఠిన చర్యలు తీసు కోవాలని కోరారు. ఎమ్మెల్సీ తాతా మధును వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో బహుజన నాయకులు బాజాన్, గుండెపంగు రమేష్, గంధం గిరి, రాజు నాయక్, లిక్కి మోహన్ రావు, సంజీవ్, శోభన్, జానీ, యేసయ్య, రఫీ, ఖాసీం భాయ్, ఖలీల్, షఫీ, అహ్మద్, వీరబాబు, ప్రవీణ్, రాంబాబు, పిడమర్తి బాబురావు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ బూతుల పురాణాలు శాసనసభ ప్రతిష్టను దిగజార్చారు


- **కేశగాని భద్రయ్య డివైఎఫ్ఐ జిల్లా నాయకులు**




**కోదాడ – సెప్టెంబర్ 9 (సత్యనిష్ట)** తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలు వదిలేసి సభలో తిట్టుకోవడం సరికాదనీ సిపిఎం మండల కమిటీ సభ్యులు కేసగాని భద్రయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ శాసనసభ ప్రతిష్టను దిగజార్చారని, సీనియర్ శాసన సభ్యులు అయ్యుండి కూడా దిగ జారచు రాజకీయాలు మానుకోవాలని రాజకీయాల్లో వ్యక్తి గత సహనం కావాలని సమాజం తలదించుకునే బూతు పదాలు సరికాదని అన్నారు. అధికార పక్షం, ప్రతిపక్షం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టలీ, ప్రజా సమస్యలపై ప్రజల దృష్టిని మళ్లించడానికి అధికార పక్షం, ప్రతిపక్షం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాయి తప్ప ప్రజలకు ఒరిగేదేం లేదన్నారు. అసెంబ్లీ లో కమ్యూనిస్టు ప్రజా ప్రతినిధులు సంఖ్యా బలం ఎక్కువ లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందనీ అధికార పక్షం ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. ఇలాంటి దుర దృష్టకర సంఘటనలు పునరా వృతం కాకుండా ఇరు పక్షాలు ప్రజల సమస్యలపై ముందుకెళ్లాలన్నారు.

## క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఆందోళనకు పరిష్కారం చూపాలి

### సీఎంకు వినతిపత్రం అందజేసిన బిక్షం గౌడ్



**నల్లగొండ --సెప్టెంబర్ 9 (సత్యనిష్ట)** పిఆర్‌సి మంజూరి , సీపీస్ రద్దు,పెండింగ్ లో ఉన్న 6 డి ఏ ల విషయం లో క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ఆందోళన కు వెంటనే పరిష్కారం చూపించాలని బుధవారం అసెంబ్లీ లో ఏమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యములో ముఖ్యమంత్రి కి వినతి పత్రం ఇచ్చిన పి ఆర్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ . ఈ కార్యక్రమంలో ఉన్న శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలి

### దరఖాస్తుల స్వీకరణలో సచివాలయ సిబ్బంది సహకరించాలి



**విఆర్ పురం-సత్య నిష్ఠ** పోలవరం జిల్లా ఎన్టీఆర్ పెన్షన్ల దరఖాస్తుల స్వీకరణకు ప్రభుత్వం తక్కువ సమయం కేటాయించిన నేపథ్యంలో, అర్హత కలిగిన ప్రతి అభ్యర్థికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించా లని ఆదివాసి సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షులు వీర్ల శ్రీనివాసరావు కోరారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరించడంతో పాటు, దరఖాస్తుదారులకు చిన్నచిన్న లోటుపాట్లు ఉన్నట్లయితే వాటిని స్పష్టంగా తెలియజేసి, వాటిని సరిచేసుకునేందుకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. అర్హత ఉన్నప్పటికీ అవసరమైన ధ్రువపత్రాలు లేకపోవడం లేదా వాటి జారీలో జాప్యం కారణంగా ఎవరూ దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కోల్పోకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా అర్హతకు సంబంధించిన ధ్రువపత్రాల జారీలో జాప్యం లేకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దరఖాస్తుల గడువు తక్కువసమయం ఉన్నందున సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఒక్కరి దరఖాస్తును గడువులోగా స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అర్హత కలిగిన ఒక్కరూ కూడా ప్రభుత్వ సంక్షేమ పథకానికి దూరం కాకుండా చూడాలని, అర్హులందరికీ ఎన్టీఆర్ పెన్షన్ కానుక అందేలా అధికారులు సహకరించాలని వీర్ల శ్రీనివాసరావు కోరారు.

# అంగన్వాడికి కేంద్రానికి తాళం వేసిన ఇంటి యజమాని

- **అద్దె చెల్లించని అధికారులు**

**సత్య నిష్ట ఆర్ సి హుజుర్నగర్**
సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండల పరిధిలోని అమరవరం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రానికి ఇంటి యజమాని తాళం వేసిన ఘటన చోటు చేసుకుంది గత కొద్ది నెలలుగా ప్రభుత్వం నుంచి అద్దె బకాయిలు విడుదల కాకపోవడంతో విసుగు చెందిన భవన యజమాని కేంద్రానికి తాళం వేసినట్లు సమాచారం. ఈ చర్య వల్ల కేంద్రం పరిధిలోని గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు రోజువారీ అందాల్సిన పౌష్టికాహార పంపిణీ నిలిచిపోయింది. ముఖ్యంగా ప్రభుత్వం అందించే గుడ్లు, బాలామృతం వంటి పోషకాహారం అందక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంగన్‌వాడీ కేంద్రం మూతపడటంతో పిల్లలు, మహిళలు నిరాశతో వేఖ తిరి గారు గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులు, మహిళల ఆరోగ్య పరిరక్షణ కు కీలకమైన అంగన్‌వాడీ కేంద్రం ఇలా అద్దె బకాయిల కారణంగా మూతపడటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత



మహిళా, శిశు సంక్షేమ శాఖ (×జణూ) అధికారులు మరియు ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, పెండింగ్‌లో ఉన్న అద్దె బకాయిలను వెంటనే చెల్లించి కేంద్రాన్ని పునఃప్రారంభించాలని గ్రామస్తులు, లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు. పోషకాహార పంపిణీలో ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని కోరుతున్నారు.

# ఆపదలో ఉన్న మిత్రురాలిని ఆదుకున్న తోటి స్నేహితులు

**సత్య నిష్ట ఆర్ సి హుజుర్నగర్ గరిడేపల్లి:** ఆపదలో ఉన్న స్నేహితురాలిని ఆదుకున్నారు తోటి స్నేహితులు వివరాల్లోకి వెళితే స్నేహానికి నిజమైన అర్థం చెప్పారు గరిడేపల్లి గ్రామా 2005 2006 స్కూల్ లో సంవత్సరం లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థి మర్రి శ్రీదేవికి కి స్నేహితురాలు కి గత కొద్దీ రోజుల క్రితం తన భర్త అనారోగ్యం తో చనిపోవడం తో తోటి



స్నేహితులు అందరు కలిసి ఇరవై రెండు వేల ఐదు రూపాయలని తన పిల్లల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారుఈ సందర్భంగా వారు మాట్లడుతూ కలిసి చదువుకోవడమే కాదు, కష్టాల్లో ఆదుకోవడమే నిజమైన స్నేహమని నిరూపించారు. ప్రతి ఒక్కరు ఆపదలో మనకు తోచినంత సహాయం చెయ్యటం మంచి అలవాటు అని పేర్కొన్నారు

## నడిగూడెంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం



**కోదాడ - సెప్టెంబర్ 9 (సత్యనిష్ట)** నడిగూడ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ దిష్టి బొమ్మను బుధవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మొక్క బిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను అవమాన పరచడం అంటే తెలంగాణలో ఉన్న దళిత సమాజాన్ని మొత్తం అవ మానించి నట్లేనని బిఆర్ఎస్ పార్టీ అహంకారానికి వ్యతి రేకంగా కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయటం జరిగిందన్నరూ. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల పోరం కన్వీనర్ బూత్కూరు వెంకటరెడ్డి, సర్పంచులు దున్నా శ్రీనివాస్ గోసుల రాజేష్, దాట్ల నాగేశ్వరరావు, వేల్పుల సోమయ్య, విమల పంగు సరోజినీ రంగయ్య, కేశగాని సరిత లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, బడేటి వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి లింగారెడ్డి, గుండు చిన్న శ్రీను, పాత కోట్ల నాగేశ్వరరావు, నలమాధ వీరబాబు, గుండు విజయ రామారావు, పిఎసిఎస్ రిటైర్ ఉద్యోగి కిన్నెర సాయిబాబా, షేక్ మౌలానా, ఏలుగూరు ఉపేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలి

- **పోలీసులకు సహకరించాలి.. డీజేలకు అనుమతి లేదు**
- **చండూర్ పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం**



**చండూరు-సత్యనిష్ఠ :** ఈ నెల 14వ తేదీ నుంచి ప్రారంభం కానున్న గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని చండూర్ పోలీసులు సూచించారు.గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్ర మాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుం డా నిర్వాహకులు, ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కోరారు. బుధవారం చండూర్ పోలీస్ స్టేషన్‌లో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణ, ఊరేగింపులు, నిమజ్జనం తదితర అంశాలపై చర్చించారు. శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీ సులకు సహకరించాలని అధికారులు సూచించారు.గణేష్ ఊరేగింపుల్లో డీజేలకు అనుమతి లేదని, నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఉత్సవాల సందర్భంగా వివాదాలకు, అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటించాలని కోరారు.ఈ సమావేశంలో చండూర్ సీఐ టీ. రాము, ఎస్ఐ శివకుమార్, ఏఎస్సై వెంకటేశ్వర్లు, హెచ్‌సీ శంకరయ్య, పోలీస్ సిబ్బంది కృష్ణ కౌశిక్, రాజు, అనిల్, కిరణ్ కుమార్, సైదులు, చండూర్ మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు, పాలకవర్గ సభ్యులు, చండూర్ మండలంలోని గ్రామ సర్పంచ్‌లు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, గణేష్ ఉత్సవ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడేది ఎర్రజెండా పార్టీ

**సత్య నిష్ట ఆర్ సి హుజుర్నగర్ గరిడేపల్లి:** నిరంతరం పేద ప్రజల సమస్య ల పై పోరాడేది ఎర్ర జెండా మాత్రమే అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు బుధవారం మండల పరిధిలోని  రంగాపురం గ్రమంలో తెలంగాణ సాయుధ పోరాట  వారోత్సవాల సందర్భంగా పోటు ఎర్రమ్మ, రాఘవయ్య గార్ల స్థూపాలను, అలాగే వెలిదండ గ్రామంలోని మేదరమెట్ల మట్టయ్య గారి స్తూపాన్ని సందర్శించారు. అనంతరం మాట్లడుతూ భూస్వాములు దేశ్ ముఖ్ లు జమీందారుల కు వ్యతిరేకంగా పోరాటం చేసి, వేలాది గ్రామాలను విముక్తి చేసి, పది లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిపెట్టిన ఘనత కమ్యూనిస్టు పార్టీది.అని తెలంగాణ సాయుధ పోరాటంలో పేదల పక్షాన పోరాటం చేసి  నాలుగు వేల మంది అమరవీరులను త్యాగం చేసిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది. తెలంగాణ సాయుధ పోరాటంలో పేద ప్రజల పక్షాన తుపాకులు పట్టుకుని సాయుధ పోరాటం చేసి వేలాది గ్రామాలను విముక్తి చేసి, లక్షలాది  ఎకరాల భూములను పంచిపెట్టిన ఘనత కమ్యూనిస్టు పార్టీ దని అన్నరు పేద ప్రజల బతుకులు మారాలంటే ఎర్రజెండా రాజ్యం రావటం ద్వారానే సాధ్యం




అవుతుందని, ఎర్రజెండా రాజ్యం కోసం,సమ సమాజ నిర్మాణం కోసం ప్రజలందరూ పోరాడాల్సిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని అమరవీరుల త్యాగాలను మరొక్కసారి స్మరించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య,రంగాపురం గ్రామ సర్పంచ్ కట్ట కళ్యాణి, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు తిరగమల్ల కిరణ్,కట్ట అశోక్, గ్రామ కార్యదర్శి కుంభం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో బెల్ట్ షాపులను అడ్డుకుంటాం

- ఐద్వా నాయకురాలు హెచ్చరిక



**విఆర్ పురం-సత్య నిష్ఠ:** పోలవరం జిల్లా  రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన లైసెన్స్ షాపుల్లో కాకుండా ఆదివాసి గిరిజన గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నారని గ్రామాల్లో యువత మద్యం మత్తులో ఉంటున్నారని తక్షణమే ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవాలి లేదంటే బెల్ట్ షాపుల ద్వారా అమ్ముతున్న మద్యం అమ్మకాలను ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో అడ్డుకుంటామని సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎంపీపీ కారం లక్ష్మి సోడి రమాదేవి లో హెచ్చరించారు. గ్రామ గ్రామాన బడి ఉండాలని అనేకమంది మేధావులు కోరుకుంటారు కానీ ప్రతి గ్రామంలో బడి లేకపోయినా మద్యం షాపులు మాత్రం విచ్చలవిడిగా దర్శనమిస్తున్నాయని దీనివలన తల్లిదండ్రులకు చేతికి సహాయం చేయవలసిన యువత మద్యానికి అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ఇది మద్యం ఎక్సైజ్ మరియు పాలకుల నిర్లక్ష్యం వల్లే జరుగుతుందని ఈ దేశానికి భావి భారతం పౌరులుగా ఎదగాల్సినటువంటి యువతను మద్యానికి బానిసలుగా ఈ పాలకులు తయారు చేస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా పొలాల్లో పచ్చని పంట ఉండాల్సిన చోట బీర్ కోటర్ సీసాలు దర్శనమిస్తున్నాయని, రైతు పాదాలు తెగిపోయి రైతు కంటనీరు పెడుతున్నాడని తక్షణమే బెల్ట్ షాపులను ఎక్సైజ్ శాఖ అధికారులు అడ్డుకోకపోతే ఐద్వా ఆధ్వర్యంలో అడ్డుకుంటామని హెచ్చరించారు.

# నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కలమెత్తిన గొప్ప ప్రజాకవి కాళోజి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్

**కోదాడ - సెప్టెంబర్ 9 (సత్యనిష్ట)** నిజం రజాకార్ల నిరంకుశ పాలనకు వ్యతి రేకంగా కలమెత్తిన గొప్ప ప్రజా కవి కాళోజి నారాయణ రావు అని నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. బుధవారం నడిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు కాళోజి జయంతి వేడుకల ను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయ న చిత్ర పటానికి పూలమాలా లేసి నివాళులు ఆర్పించారు. అనంతరం మాట్లాడుతూ కాలోజీ రాజకీయ సామాజిక చైతన్యం పై, గల మెత్తిన మహోన్నత వ్యక్తి అన్నారు. అతను స్వాతంత్ర ఉద్యమం తో పాటు, తెలంగాణ తొలి దశ ఉద్యమాలు కూడా



కీలక భూమిక పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలు గూరి నాగరాజ్, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉపాధ్యాయులు డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు, నవీన్, అంగన్వాడి టీచర్ కవిత, ఏఎన్ఎం సుజాత, ఆశ కార్యకర్తలు సునీత, శ్రీలక్ష్మి, లక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ వంశీ, గ్రామస్తులు మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు లతీఫ్ బాబు, ప్రసాదు, మాధవరావు, శ్రీను, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# కాళోజీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘన నివాళులు

**నల్లగొండ-సెప్టెంబర్ 9 ( సత్య నిష్ట)**
తెలంగాణ కవి, ప్రజాకవి శ్రీ కాళోజీ నారాయణరావు గారి జయంతి కార్యక్రమాన్ని బుధవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. బాలమ్మ గారు కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు గారు తెలంగాణ యాసలో తన రచనల ద్వారా ప్రజల్లో



చైతన్యం తీసుకువచ్చారని, తెలంగాణ ఉద్యమానికి తన సాహిత్యంతో ఎంతో సేవ చేశారని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు మేరెడ్డి యాదగిరి రెడ్డి, సాహితీ మేఖల సంస్థ ప్రధాన కార్యదర్శి పున్న అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ ఎం. రాజేష్, లైబ్రేరియన్ ఆర్. కుసుమశ్రీ, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో అన్ని పదవులు ఒకే సామాజిక వర్గానికి ఇస్తారా ?

- పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్‌గా బీసీలు ఎవరు కనబడలేదా ?
- బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్



**హైదరాబాద్ -సెప్టెంబర్ 9 ( సత్య నిష్ట):** కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం అనేది ఒట్టి డ్రామా మాత్రమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవులు అన్నింటిని ఒకే ఒక సామాజిక వర్గాన్ని కేటాయిస్తూ బీసీలకు బీసీలకు మొండి చేయి చూపిస్తున్నారని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు చైర్మన్ గా ఆ పదవికి అర్హులైన ఒక్క బీసీ కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కనబడలేదా అని లింగంగౌడ్ ఆరోపించారు.పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ చైర్మన్ గా రిటైర్డ్ అయిన మాజీ ఐఆర్ఎస్ లక్కడి రాజశేఖర్ రెడ్డి మాత్రమే అర్హుడా అని అన్నారు. అన్ని రంగాల్లో 60 శాతం ఉన్న బీసీలకు 42 శాతం వాటా కల్పిస్తామని చెప్పి,5 శాతం లేని వారికి ముఖ్యమైన పదవులు కేటాయిస్తు బీసీలను మోసం చేస్తున్నారని అన్నారు.